477) శంకరాభరణం

ప॥ హరియు నొక్కడే గురి ఆత్మలో నొక్కటే గురి। విరివి నెంత చదివినా వేరు గాబొయ్యీనా॥

చ॥ అందరిచూపులు నొక్కటైనందుకు గురి। యెందూ గొండ కోండేకాక యితరముగా జూచెనా।
అందరిరుచులు నొక్క టైనందుకు గురి। చెంది తీపు తీపే కాక చేదుగా జేకొనేరా॥

చ॥ వొప్పుగా నందరివూర్పు లొక్కటైనందుకు గురి। కప్పుర మదేకాక కస్తూరిగా మూకొనేరా।
యెప్పుడూ నిందరివివి కేకమైనందుకు గురి। తిప్పి తిట్టు తిట్టేకాక దీవెనగా వినేరా॥

************************************************************************************************



చ॥ యీరీతి నిందరిచిత్త మేకమైనందుకు గురి। మేరతో సూర్యోదయము మించి రేతి రయ్యీనా।
తేరి శ్రీవేంకటపతి దేవుడైనందుకు గురి। కోరినవారివరాలే కొంగుపైడిగాదా॥